క్లుప్తంగా

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కారేపల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకుడు రామ్మూర్తినాయక్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు మంజులు, వైరా నియోజక వర్గ నాయకుడు రామ్మూర్తినాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ భద్రునాయక్, రాములు, సుక్యా, రాజు, హీరాలాల్, బిచ్చు, రాంబాబు, ఎస్సీసెల్ నాయకులు పాల్గొన్నారు.

రజక సేవాసంఘం కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం: మండలంలోని మామునూర ఉన్నత పాఠశాలలో ఆదివారం తెలంగాణ రజక సేవాసంఘం 3వ మహాసభ జరిగింది. ఈ సభలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బాలాజీ, కార్యదర్శిగా గోపిరాజుతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తమ్మారపు బ్రహ్మయ్య, నిమ్మటూరి రామకృష్ణ, నాగేశ్వరరావు, విజయబాబు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలి

ముదిగొండ: నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ కోరారు. ఐద్వా ఆధ్వర్యంలో ముదిగొండలో నిరసన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధరలు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, ప్రభావతి, ఎంపీటీసీ అరుణ, లలిత, రేణుక, జయమ్మ, సైదమ్మ, వెంకట్రావమ్మ, నాగమణిలు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబాలకు గురుజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్తలూరి ప్రసాద్, దారా యేసురత్నం, ప్రకాశరావు, బి.మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

నియామకం..


షేక్ సైదులు

మధిర: ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం కార్యనిర్వాహక సభ్యుడిగా మధిర మండలంలోని ఇల్లూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ షేక్ సైదులును నియమించారు. 1956 సంవత్సరంలో శ్రీ భక్త గెంటేల నారాయణరావు కళాశాల ఏర్పాటుకు 120 ఎకరాల తన సొంత భూమిని దానంగా ఇచ్చారు. విద్యా ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సాధించిన గెంటేల నారాయణరావు పేరుతో కాంస్య విగ్రహ ఏర్పాటు కోసం పూర్వ విద్యార్థుల సంఘం రిజిస్టర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని కల్పించిన సంఘం అధ్యక్షులు ఎస్.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కత్తి నెహ్రూ, షౌకత్ అలీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తనికెళ్లలో మున్నూరు కాపు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సమావేశంలో మునేశ్వరరావు, రామారావు, గోపాలరావు, భాస్కరరావు, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, నరేంద్రనాయుడు, నాగరాజు, సూర్యనారాయణ, రంగారావు, నరసింహారావు పాల్గొన్నారు.

శాకాంబరీదేవిగా పెద్దమ్మతల్లి

కారేపల్లి/తల్లాడ: కారేపల్లిలోని శ్రీపెద్దమ్మతల్లి, తల్లాడలోని కోటమైసమ్మతల్లు లు శాకాంబరీ దేవిగా భక్తులకు ఆదివారం దర్శనమిచ్చారు. ఆషాఢమాసం సందర్భంగా.. ఆలయ పూజారులు మల్లికార్జున శర్మ, కంచెల సతీష్ శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

పాండురాజుకు పూజలు

చింతకాని: మండలంలోని మత్కేపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తులు ఆదివారం పాండురాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన పాయసాన్ని పాండురాజుకు నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కులపెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉసర్పంచ్‌కు నివాళి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మాజీ ఉపసర్పంచ్ బండి పెద్దవెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆయన మృతదేహాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డాక్టర్ మట్టా దయానంద్‌లు వేర్వేరుగా సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

పల్లెలకు వెలుగు ఏది ?

- పలు గ్రామాలకు నడవని బస్సులు
- విద్యార్థులకు, ప్రజలకు తప్పని ప్రయాణ కష్టాలు
- పరిమితికి మించి తిరుగుతున్న వాహనాలు
- ఇష్టానుసారంగా దండుకుంటున్న ఆటోవాలాలు
- చోద్యం చూస్తున్న ఆర్టీసీ అధికారులు


ఆర్టీసీ సేవలకు నోచుకోని గొల్లెనపాడు గ్రామ వ్యూ

వైరారూరల్: పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ అందిస్తున్న సేవలు ప్రస్తుతం కొన్ని గ్రామాలకే పరిమితమవుతున్నాయి. దీంతో ప్రజలు, విద్యార్థులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రైవేట్ వాహనాలు కూడా అన్నివేళలా సురక్షితంగా సాగడం గగనమే. ఓ వైపు పాలకులు విద్యార్థుల సంక్షేమమే లక్ష్యమని డంబికాలు పలుకుతుంటే.. మరోవైపు ప్రజల వద్దకు ఆర్టీసీ అంటూ అధికారులు ఆర్టీసీ సేవలపై ప్రచారాలు చేస్తున్నారు. ఈ ప్రచారాలన్నీ కాగితాలకే తప్ప ఆచరణలో మాత్రం నోచుకోవడం లేదు.

ఇబ్బందుల్లో ప్రయాణికులు..

ఊర్లకు పల్లెవెలుగు బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ కూలి పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్లలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. అవకాశం ఉన్న తల్లిదండ్రులు వారి వాహనాలపై దింపుతున్నారు. లేనివారు ఆటోల కోసం పడిగాపులు కాస్తున్నారు. దీంతో మా పల్లెలకు వెలుగు ఉంటుందో ఉండదోనని ఆందోళన చెందుతున్నారు.

బీటీ రోడ్లు ఉన్న ఫలితం శూన్యం..

రోడ్డున్న ప్రతీ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పుకునే పాలకులకు.. వైరా మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లేందుకు బీటీ రోడ్లు సౌకర్యవంతంగా ఉన్నా కానరావడం లేదా అని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఖమ్మం వెళ్లాలంటే వైరా వరకు ఆటోలో వచ్చి అక్కడి నుంచి బస్సుల్లో వెళ్లాల్సి వస్తుంది.

ఇక్కడ ఉన్న ఎస్టీ గురుకులంలో దూర ప్రాంతాల విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిని చూసేందుకు ప్రతి ఆదివారం తల్లిదండ్రులు వందల సంఖ్యలో వస్తుంటారు. కొందరు ద్విచక్రవాహనాలల్లో, మరికొందరు ఆటోళ్ల ప్రయాణించాల్సి వస్తుంది. వీరి సౌకర్యార్థం పల్లెవెలుగు బస్సు సేవలను ప్రారంభిస్తే బాగుంటుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

మండలంలోని గ్రామాలకు చేరని బస్సులు..

వైరా మండలంలో మొత్తం 22 పంచాయతీలు ఉన్నాయి. మరో మూడు వరకు శివారు గ్రామాలు ఉన్నాయి. కానీ ఇందులో ఆర్టీసీ సేవలు కొన్ని గ్రామాలకు మాత్రమే పరిమితమయ్యాయి. ఖానాపురం, గన్నవరం, వల్లాపురం, కోస్టాల, ముసలిమడుగు, పుణ్యపురం, కొండకొడిమ, అష్ణగుర్తి, గొల్లెనపాడు, వల్లాపురం గ్రామాలకు నేటికి బస్సు సౌకర్యం లేదు. గతంలో నామమాత్రపు బస్సు సౌకర్యం కల్పించి.. ఇప్పుడు అది కూడా లేకుండా చేశారు.

ఇదివరకు నడిచిన బస్సు వివరాలు..

- గతంలో ఉదయం వేళలో అష్ణగుర్తి నుంచి ఖమ్మం వెళ్లేందుకు ఒక్క బస్సు మాత్రమే ఉండేది.
- గత ఏడాదిన్నర క్రితం వైరా నుంచి కృష్ణా జిల్లాలోని నెమలి వెళ్లేందుకు మధిర డిపో రెండు బస్సు సర్వీసులను ప్రారంభించి లక్ష్మీపురం నుంచి సిరిపురం గ్రామానికి అనుసంధానంగా దాచాపురం వరకు ఆర్టీసీ సేవలను కొనసాగించింది. కాలక్రమేనా ఆ సర్వీసులను రద్దు చేసి ప్రస్తుతం మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాత్రి 10 గంటల సమయంలో ఆంధ్రా నుంచి హైద్రాబాద్‌కు వెళ్లే సర్వీస్ మాత్రమే కొనసాగిస్తుంది.
- వైరా నుంచి మధిర, జగ్గయ్యపేట వెళ్లే రాష్ట్రీయ రహదారికి అనుసంధానంగా ఉన్న సోమవరం, తాటిపూడి, రెబ్బవరం, గొల్లపూడి, పాలడుగు గ్రామాలకు మినహా ఉదయం వేళలో వైరా మండలంలోని ఏ ఒక్క గ్రామానికి కూడా బస్సు సౌకర్యం లేకపోవడం విడ్డూరం.

దండుకుంటున్న ఆటో వాలాలు..

బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇదే అదునుగా భావించిన ఆటోవాలాలు దండుకుంటున్నారు. సొంత అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లాలంటే ఆటోలే ప్రత్యామ్నాయం కావడంతో ఆటోవాలాలు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు ఆటోలో పరిమితికి మించి ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బంది అవుతోంది..



గతంలో మా గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేది. కానీ ప్రస్తుతం లేదు. దీంతో మాతో పాటుగా గ్రామ ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ నుంచి ఖమ్మం వెళ్లాలంటే వైరా వరకు సుమారు 19 కిలో మీటర్లు ఆటోలో వెళ్లాలి. కొన్ని సందర్భాలల్లో సమయానికి ఆటోలు కూడా దొరకడం లేదు. దీంతో ఆటోవాలాలు కూడా అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు. కావున ఆర్టీసీ బస్సులు కొనసాగిస్తే బాగుంటుంది.

– మడుపల్లి సునీల్, దాచాపురం

బస్సులను పునఃప్రారంభించాలి..



గత కొన్నేళ్ల క్రితం సిరిపురం మార్గం వైపు షెడ్యూల్ బస్సులను కేటాయించాలని పాదయాత్ర చేశాం. ఆ సమయంలో ఆర్టీసీ అధికారులు స్పందించి ఒక కమిటీ వేసి వైరా నుంచి ఆంధ్రాలోని నెమలి వరకు పల్లె వెలుగు బస్సులను సుమారు మూడున్నర సంవత్సరాలు నడిపారు. ప్రస్తుతం ఆసేవలు నిలిపివేసి ఏడాదిన్నర కావస్తుంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి పల్లె వెలుగు సేవలను పునఃప్రారంభించాలి.

– ఐనాల రాజీవ్, కనకగిరి సిరిపురం

బీజేపీ సద్దుల సమావేశం


వైరా: కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

వైరా/మధిర: బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టిఫిన్ పే చర్చా కార్యక్రమంలో భాగంగా ఆదివారం వైరా రిజర్వాయర్ పార్కులో, మధిర ట్యాంక్‌బండ్‌పై ఉన్న కట్టమైసమ్మ గుడి వద్ద బీజేపీ సద్దుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎవరి టిఫిన్ బాక్సు వారు తెచ్చుకుని తిని సమావేశంలో పాల్గొన్నారు. వైరాలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం రాథోడ్, గిరిజన మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్‌లు హాజరై ప్రసంగించారు. పార్టీ సంస్థాగత విషయాలు, బూత్ కమిటీల నిర్మాణం, ప్రజా సమస్యలపై పోరాటం తదితర అంశాలపై చర్చించారు. పార్టీ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను గడప గడపకూ తీసుకెళ్లడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, నరకుల వెంకటేశ్వరరావు, ఏలే భద్రయ్య, మల్లిఖార్జున్, రమేష్, గోపాలకృష్ణ, వెంకట కృష్ణ, నరేష్, కల్యాణ్, నాగేంద్రబాబు, కుమార్, దరియా, బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరాజు, బీజేఈప జిల్లా కార్యదర్శి సాంబశివరావు, పట్టణ, మండల అధ్యక్షులు రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారావు, నరసింహారావు, స్వర్ణాకర్, ప్రకాష్, మోహన్‌రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం దిశగా అడుగులు వేయాలి


సమావేశంలో రాంబాబు, దీప్తి తదితరులు

తల్లాడ: రాజ్యాంగం దిశగా బహుజనులు అడుగులు వేయాలని దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు అన్నారు. తల్లాడలో ఆదివారం దళిత సంక్షేమ సంఘం సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా నారపోగు దీప్తిని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితులు, బీసీలు, మైనార్టీలు, అగ్రకుల పేదలకు సరైన ఫలాలు అందడం లేదన్నారు. దళితులతోపాటు బీసీ, మైనార్టీ వర్గాల రాజ్యాంగం దిశగా అడుగులు వేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో తమ అభ్యర్థులు బరిలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా నారపోగు దీప్తి మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం నాయకులు కొలికపోగు దర్మరాజు, తుంగా రామక్రిష్ణ, దాసరి శ్రీను, కంటి కేశవా పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు శిక్షణ అభినందనీయం


సమావేశంలో మాట్లాడుతున్న సలీం

సత్తుపల్లిటౌన్: గ్రామీణ వైద్యులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రకటించటం అభినందనీయమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే సలీం అన్నారు. సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో ఆదివారం జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ వైద్యుల శిక్షణా తరగతులను వ్యతిరేకిస్తున్న జూనియర్ డాక్టర్ల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రామీణ వైద్యులకు ఇచ్చే శిక్షణపై మానవతా దృక్పధంతో జూనియర్ డాక్టర్లు సానుకూలంగా స్పందించాలన్నారు. అనంతరం ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన సీతానగరం గ్రామీణ వైద్యురాలు లక్ష్మీకి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లారి వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామారావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి ప్రసాద్, లాలేశ్వరరావు, డాక్టర్లు హర్షిత్, డాక్టర్ తన్మయి, సుందర్‌రావు, మట్టా రాజేష్, రవి, రాము, చెన్నారావు, వెంకటేశ్వరరావు, నాగరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

428 జీఓను సవరించి శిక్షణ ఇవ్వాలి

బోనకల్: ఆర్ఎంపీలకు శాపంగా మారిన జీఓ నంబర్ 428ను సవరించి వారికి శిక్షణ ఇవ్వాలని ఆర్ఎంపీడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ రుద్రగాని ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రావినూతల రైతు వేదికలో ఆదివారం ఆ సంఘం మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్ఎంపీలకు ట్రెయినింగ్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండల్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు జేడీ మూర్తి, షేక్ హసన్, రామారావు, గోపి, ఖాసీం, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

ఎన్నికలే లక్ష్యంగా.. వందరోజుల కార్యాచరణ


మాట్లాడుతున్న నంబూరి రామలింగేశ్వరరావు

సత్తుపల్లి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా వంద రోజుల ప్రత్యేక కార్యాచరణకు బీజేపీ శ్రీకారం చుట్టిందని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లిలోని మెట్టాంజనేయస్వామి ఆలయం ఆవరణలో ఆదివారం జరిగిన నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికీ ప్రధాని మోదీ సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, బాలకృష్ణారెడ్డి, షేక్ రహ్మతుల్లా, నర్సింహామూర్తి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దుర్గాప్రసాద్, విజయశ్రీ దంపతులు

మధిర: మధిర పట్టణంలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆదివారం వృద్ధులకు అన్నదానం చేశారు. ప్రముఖ సుబాబుల్ వ్యాపారి ముువ్వా దుర్గాప్రసాద్, విజయశ్రీ దంపతుల కుమార్తె ముువ్వా రచన(యూఎస్ఏ) పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

దోపిడీ లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

కొణిజర్ల: దేశంలో దోపిడీ లేని సమాజ నిర్మాణమే సీపీఎం లక్ష్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ అన్నారు. మండలంలోని తీగలబంజరలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులలో ఆదివారం ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తిరుమలరావు, మండల కమిటీ సభ్యుడు ప్రసాద్, మాధవరెడ్డి, చెన్నారావు, గోపయ్య, గిరి, అలీ, హరిచంద్, చలపతిరావు,సరోజినీ పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

మధిర: మండలంలోని చిలుకూరు గ్రామానికి చెందిన వీఆర్ఏ కిష్ట వెంకటేశ్వర్లు (80) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతి పట్ల గ్రామ సర్పంచ్ నిడమానూరి సంధ్యా వంశీ సంతాపం తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు


ఫ్లెక్సీలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

సత్తుపల్లి: టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ విధానాలు, కేసీఆర్ విధానాలను తెలిపే ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామగ్రామాన ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా గంగారానికి చెందిన సీనియర్ నాయకుడు అమరవాది వెంకటేశ్వరరావును పరామర్శించారు. ముందుగా క్యాంప్ కార్యాలయంలో యాదవుల కమ్యూనిటీ హాల్‌కు రూ.50 లక్షల చెక్కును సంఘం బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమా, వనమా వాసు, అల్లైఖ్య, చెక్కిలాల మోహన్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దాసరి ప్రసాద్‌రెడ్డి, రఫీ, కృష్ణయ్య, సోమిరెడ్డి, వెంకటేశ్వరరావు, అశోక్, పవన్, యాదవుల సంఘం అధ్యక్షుడు నర్సింహారావు, కృష్ణారావు, గంగుల బాబు, సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీకాంత్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, చిన్నస్వామి, శివ, పెద్దిరాజు, శ్రీను, బాబి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాఢ బోనాలు


బోనాలు ఎత్తుకున్న మహిళలు

తల్లాడ: మండలంలోని నరసింహారావుపేట గ్రామంలో మొక్క పోచమ్మ అమ్మవారికి ఆదివారం ఆషాఢ బోనాలు సమర్పించారు. గ్రామం నుంచి బోనాలతో వెళ్లి అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. మొక్క పోచమ్మ దేవాలయంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నరసింహారావుపేట, అన్నారుగూడెం గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

మధిర: మండలంలోని దేశానేనిపాలెం గ్రామంలో ఆదివారం బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పండుగ సందర్భంగా ప్రభ బండితో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో, యువత నృత్యాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సాంప్రదాయబద్ధంగా ముత్యాలమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుమాటి పెద్ద నర్సిరెడ్డి, ఆవుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నారుగూడెం విద్యార్థినికి ట్రిపుల్ ఐటీలో సీటు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దారా నవ్య ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా నవ్యను ఆదివారం పలువురు అభినందించారు. ట్రిబుల్ ఐటీ కర్నాటక రాష్ట్రంలోని దర్వాడ ఐఐటీలో ప్రవేశం లభించింది.

సంతకాల సేకరణ

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలో బంచరాయి భూములకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు పంతు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు లావూరి వెంకటేశ్వర్లు, బానోత్ వీరన్న, వరాలి, ధరావత్ రాములు, అచ్చమ్మ, లక్ష్మి, మంగా, దస్మా పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన ప్రభుత్వాలకు మద్దతు

ఏన్కూరు: రానున్న ఎన్నికల్లో ఏ ప్రభుత్వం మాదిగల వర్గీకరణ కోసం స్పష్టమైన హామీ ఇస్తే రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలంతా ఆ పార్టీకి మద్దతు ఇస్తామని మాదిగ హక్కుల దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ కురుపెల్లి శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన మోదీ ప్రభుత్వం హామీలు మరిచిందన్నారు. కార్యక్రమంలో మాదిగ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి నరేష్ మాదిగ, నాయకులు ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెనుబల్లి : ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్నాసి బాలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం వీయంబంజర్‌లోని అరుణోదయ పాఠశాలలో జరిగిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల ఎలక్ట్రీషియన్ల అధ్యక్షుడిగా వాకా మధు, ఉపాధ్యక్షుడిగా మరీదు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా శ్రీనివాసరావు, కోశాధికారిగా దుర్గారావులతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు దారా వీరబాబు, వెంకటేశ్వరరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

పోరాడాలి

సత్తుపల్లిరూరల్: కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతంగా ధరలు పెంచటంతో ఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని.. వీరి సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు దండు ఆదినారాయణ అన్నారు. సత్తుపల్లిలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటో కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు ఎస్‌కే యాకోబు, శ్రీనివాసరావు, కోటి, రమేష్, వెంకటనారాయణ, మురళీ, నాగరాజు, ప్రసాద్, జాని తదితరులు పాల్గొన్నారు.

కళా నిలయం సేవలు అభినందనీయం


మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ భారవి, కళానిలయం బాధ్యులు

వైరా: వైరాలోని సీపీఎం కార్యాలయంలో బోడేపూడి కళానిలయం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ప్రముఖ వైద్యులచే ఎనిమిదేళ్లుగా ఉచిత వైద్య పరీక్షలు చేయించి అందించి ఉచిత మందులు పంపిణీ చేయడం అభినందనీయం అని ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, మాజీ ఎంపీపీ బొంతు సమత, తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల మోహనరావు, రజని, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, ప్రసాద్, సత్యనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

పొంగులేటి నియామకంపై హర్షం

ఎర్రుపాలెం/కారేపల్లి: టీపీసీసీ ప్రచార కమిటీ కోచైర్మన్‌గా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నియమించడంతో ఎర్రుపాలెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు, కారేపల్లిలోని నాయకులు సినిమాహాల్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మణరావు, నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, రంగారావు, నారాయణ, అక్కిరెడ్డి, పిచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, ఉమామహేశ్వరి, వెంకట్రామిరెడ్డి, బాబురావు, రాజేష్, రామిరెడ్డి, తిరుపతిరావు, నాగేశ్వరరావు, శ్రీను, భీముడు, హీరాలాల్, నందరాజ్, నరేష్, సుధాకర్, షేరు, దోని, నాగులు, హేమ్లా, మాన్‌సింగ్, మంగీలాల్, సైదులు, పాషా, ఉపేందర్ పాల్గొన్నారు.


సమగ్ర చట్టం చేయాలి

సత్తుపల్లిరూరల్: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బందెర వెంకయ్య పిలుపు నిచ్చారు. సత్తుపల్లి మండలం బుగ్గపాడులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా నడికుదురు భాస్కర్, కందిమళ్ల నాగప్రసాద్‌తో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, ఉపసర్పంచ్ తుంపా రాఘవులు, కృష్ణవేణి, దుర్గా, అలివేలు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మకు జలాభిషేకం

మధిర: మధిర పట్టణంలోని ట్యాంక్ బండ్‌పై ఉన్న కట్టమైసమ్మ తల్లికి, పోతురాజుకు ఆదివారం మధిర స్వీమర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జలాభిషేకం నిర్వహించారు. 108 బిందెలతో చెరువులో ఉన్న నీటిని తెచ్చి దేవతామూర్తులకు జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రసాదరావు, సత్యనారాయణ, అప్పారావు, మూర్తి, భాస్కరరావు, శ్రీనివాసరావు, సాంబిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆదాము, సైదులు, శ్యామ్, గోపినాథ్, శ్రీనివాసచారి, నవీన్, అశోక్, పద్మ పాల్గొన్నారు.

కొణిజర్లలో గొర్రెల కాపరుల సంఘం ఎన్నిక


విజయం సాధించిన డైరెక్టర్లను అభినందిస్తున్న సర్పంచ్ రామారావు

కొణిజర్ల: కొణిజర్ల గ్రామ గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం ఎన్నిక ఆదివారం నిర్వహించారు. సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికకు అవకాశం లేక పోవడంతో సహకార సంఘం అధికారులు ఎన్నిక నిర్వహించారు. సాధారణ ఎన్నికలను తలపించే విధంగా బ్యాలెట్ ఏర్పాటు చేసి ఎన్నిక నిర్వహించారు. మల్లయ్య ప్రాథమిక గొర్రెల పెంపకందార్ల సంఘం పేరుతో నిర్వహించిన ఈ ఎన్నికలో బండారు కిషన్ రావు ప్యానల్, తుప్పతి నరసింహారావు ప్యానెల్‌ల తరుపున ఏడు డైరెక్టర్ల పదవుల కోసం 14 మంది పోటీ చేశారు. ఉదయం 9 గంటల నుంచి ఎన్నిక ప్రారంభం కాగా మొత్తం 407 మంది సంఘం సభ్యులు ఎన్నికలో ఓటు వేశారు. ఈ ఎన్నికలో డైరెక్టర్లు గూదె సామ్రాజ్యం (119), దేవర అలివేలు (117 ఓట్లు), చింతల ఎల్లిబాబు(111) తుప్పతి నరసింహారావు(109)తుప్పతి నాగ(108), గూదె ముత్తయ్య (103)తద్దె మహేష్ (101)ఓట్లు సాధించి డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. రాజకీయాలకు అతీతంగా ఏకగ్రీవంగా జరగాల్సిన ఎన్నిక రాజకీయ పార్టీల జోక్యంతో ఉత్కంఠ భరితంగా జరిగింది.